# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

50 - ఖాళీ సమాధి

(THE EMPTY TOMB)



సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి Bible Stories for Children to Read and Color

50 - ఖాళీ సమాధి (THE EMPTY TOMB)



# ***50 - ఖాళి సమాధి*** (THE EMPTY TOMB)

*యోహాను 42: 6-8*

యేసుదేహము ఉంచబడిన సమాధి ద్వారపు రాయి దొర్లింప బడియున్నదని, అందులో యేసు లేడని మగ్ధలీనా మరియ, పేతురుకు మరియు యోహానుకు చెప్పినది. పేతురు మరియు యోహానులు, ఇప్పుడు ఖాళి చేయబడిన సమాధిని తామే స్వయముగా చూచి తెలునుకోదలచుకున్నారు. వారిరువురు కూడా పరుగెత్తుట ప్రారంభించినారు. యోహాను ముందుగా పరుగెత్తి సమాధిని చేరుకొన్నాడు. కాని లోపలకు వెళ్ళలేదు. తరువాత అక్కడకు చేరుకున్న పేతురు లోపలకి వెంటనే వెళ్ళాడు. లోపల యేసు దేహమునకు చుట్టబడిన సన్నపునార బట్టలు మాత్రమే అతడు చూశాడు. యేసు తలకు చుట్టబడిన సన్నపునార బట్ట కూడా అక్కడ ఉన్నదిగాని, యేసు మాత్రము అక్కడలేడు. తరువాత యోహాను కూడా లోనికి వెళ్ళి ఆ బట్టలను చూశాడు. యేసు సజీవుడని ఇప్పుడు వారు విశ్వసించారు. యేసు మరల సజీవుడుగా అవతరించి ఈ ఈస్టర్ ఉదయం అందరికి ఎంతో ఉజ్జీవమైన ఉదయముగా మారిపోయినది.

ప్రార్థన

ప్రియమైన యేసు! సమాధిని గెలిచి ఎవరు కూడా చేయలేని గొప్పకార్యాన్ని మీరు చేశారు. మీరు సజీవులైన కారణాన మీయందు మేము విశ్వాసముంచినట్లయితే మేము కూడా శాశ్వతముగా జీవించెదమని నమ్ముచున్నాము. ఆమెన్!

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

యోహాను 20:29

యేసు, "నీవు నన్ను చూచి నమ్మితివి, చూడక నమ్మినవారు ధన్యులు," అని అతనితో చెప్పెను.

# కోడిపిల్ల









కోడిపిల్ల గ్రుడ్డులోనుండి బయటకు వచ్చుటకు కోడి గ్రుడ్లమీద కూర్చొని పిల్లలు గ్రుడ్లలోనుండి బయటకు వచ్చేంతవరకు వాటి పొదుగును. పిల్ల వెలుపలకు వచ్చిన తరువాత గ్రుడ్డు ఖాళీ డొల్లలుగా మారును.

అదేవిధంగా యేసు సమాధిలోనుండి లేచినప్పుడు, గ్రుడ్డులోనుండి పిల్ల బయటకు వచ్చి గ్రుడ్డు ఖాళీ చేయబడిన రీతిగా సమాధి కూడా ఖాళీ చేయబడెను.



మార్కు 9:31

ఆయన వాళ్ళతో, “ఒకడు మనుష్యకుమారునికి ద్రోహం చేసి శత్రువులకు అప్పగిస్తాడు. వాళ్ళాయన్ని చంపుతారు. మూడు రోజుల తర్వాత ఆయన తిరిగి బ్రతికివస్తాడు” అని అన్నాడు.



Translated by CLCI Bible College - Nidubrolu